క్లుప్తంగా

నేడు పశువైద్యశిబిరం

నర్వ: గాలికుంటు వ్యాధి నివారణ కోసం పశువైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి డా. అశోక్ తెలిపారు. సోమవారం రాంపూర్, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో ఈ శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. గాలికుంటు నివారణ కోసం అందించే టీకాలను ఆయా గ్రామాల రైతులు, పశుపోషకులు సద్వినియోగం చేసుకుని పశువులకు టీకాలను వేయించుకోవాలన్నారు. రైతులు తప్పకుండా ఈ టీకాలను పశువులకు వేయించి గాలికుంటు వ్యాధి భారిన పడకుండా రక్షించుకోవాలన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి తరలిన గౌడసోదరులు



నర్వ: మహబూబ్‌నగర్‌లో నిర్వహించే గౌడ్‌ల ఆత్మీయ సమ్మేళానికి మండలం నుంచి గౌడ సోదరులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండలంలోని ఆదివారం ఆయా గ్రామాల నుంచి ప్రత్యేక వాహనాలలో తరలి వెళ్లారు. ఈ వాహనాలను మండల గౌడ్ సంఘం నాయకులు లక్ష్మణ్‌గౌడ్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. సమస్యల సాధనకు ఐక్యమత్యంగా ముందుకు వెళ్తామన్నారు. తరలివెళ్లిన వారిలో లక్ష్మణ్‌గౌడ్, రామన్‌గౌడ్, సతీష్‌గౌడ్, కురుమూర్తిగౌడ్, మహేష్‌గౌడ్, రాములుగౌడ్, సుదర్శన్‌గౌడ్, తాయన్నగౌడ్, రాజుగౌడ్, కృష్ణయ్యగౌడ్, ఆంజనేయులుగౌడ్ ఉన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడికి సన్మానం



ధన్వాడ: బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా మండలానికి చెందిన మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్ ఎంపికవడంపై సంతోషం వ్యక్తం చేస్తు ఆదివారం మండల శాఖ ఆధ్వర్యంలో ఆయనకు శాలువాతో సన్మానం చేశారు. ఈ మేరకు.. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేయడం సంతోషకరంగా ఉందని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మండల అధ్యక్షుడు మాకం సురేందర్, నాయకులు ఉదయభాను, పంది రాంచద్రయ్య, కిషాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి గోవర్దన్‌గౌడ్, ఎంపీటీ ఉమేష్, గోపి, నారాయణ, భాస్కర్ ఉన్నారు.

పర్యవేక్షణ లేకుండా సీసీ రోడ్డు పనులు



ధన్వాడ: మండలంలోని కొండాపూర్‌లో అధికారుల పర్యవేక్షణ లేకుండానే సీసీ రోడ్డు పనులను నిర్వహిస్తున్నారు. ఆదివారం కావడంతో అధికారులు లేకపోవడంతో గుత్తేదారులు ఇష్టారితిన పనులు నిర్వహించారు. ఎన్ఆర్‌జీఎస్ నిధుల నుంచి రూ.10 లక్షలు సీసీ రోడ్డు నిర్మాణ నిమిత్తం ప్రభుత్వం కొండాపూర్ గ్రామానికి కేటాయించింది. ఆదివారం సెలవు దినంలో అధికారుల పర్యవేక్షణ లేకుండానే పనులు గుత్తేదారుడు ప్రారంభించారు. నాణ్యత లేకుండా వేస్తున్నారని అధికారులు పరిశీలించి పనులను నాణ్యతో చేపట్టేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

భక్తులకు సన్మానం

మక్తల్: మండలానికి చెందిన భక్తులు నాగప్ప ఆయన కుమారుడు నరేందర్ ఎల్క్టకిల్‌సైకిల్‌పై 12రోజులుగా ప్రయాణం చేసి అయోధ్యకు క్షేమంగా చేరారు. అయోధ్యలో బాలరాముడి దర్శనం చేసుకుని క్షేమంగా మక్తల్‌కు చేరారు. ఆదివారం స్థానిక శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో వారిని హిందుధార్మిక సంస్థల ఆధ్వర్యంలో సన్మానం చేశారు. కార్యక్రమంలో హిందూధార్మిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి హామీని నెరవేరుస్తాం..

కృష్ణా: ఎమ్మెల్యేగా వాకిటి శ్రీహరి ఎన్నికైన తరువాత ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను నెరవేరుస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు పట్వారి సిద్దప్ప, గ్రామ అధ్యక్షుడు సిద్రాం తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా గెలిచిన నెల రోజుల్లోనే కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సంగెంబండ ప్రాజెక్టు కాల్వల నిర్మాణంతో పాటూ పునరవాస గ్రామాల ప్రజలకు పరిహారం, సాగునీటి సమస్య పరిష్కారానికి 69 జీఓను అమలు పర్చడం, అంతర్గత రోడ్ల నిర్మాణం తదితర అంశాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



మాగనూర్‌లో..



నారాయణపేట ప్రభుత్వ ఆస్పత్రిలో..



ఊట్కూరులో..

నిండు జీవితానికి రెండు చుక్కలు



నర్వలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న డా. కేశవ్

నారాయణపేట రూరల్ : మండలంలోని కోటకొండ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పల్స్‌పోలియో విజయవంతమైంది. ముందుగా ఏర్పాటుచేసిన కేంద్రాల్లో సిబ్బంది హాజరై 0–5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. సింగారం, జాజాపూర్‌లలో జెడ్పీసీఈఓ, డీఎంహెచ్‌ఓలు పర్యవేక్షించారు. వైద్యులు, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. మండలంలో 5001మంది చిన్నారులకు చుక్కలు వేశారు. అదేవిధంగా పట్టణంలోని పీపీ యూనిట్ ఆధ్వర్యంలో 1011యూపీహెచ్‌సీ అశోక్‌నగర్ బృందం 2085మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. బస్టాండ్‌తోపాటు ప్రధాన చౌరస్తాలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేశారు.

నర్వ: చిన్నారుల నిండు జీవితాలకు రెండు పోలియో చుక్కలు అవసరమని పీహెచ్‌సీ వైద్యులు డా. కేశవ్ అన్నారు. ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల్లో అందిస్తున్న పోలియో చుక్కల కార్యక్రమాన్ని అయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పెద్దకడ్మూర్ పంచాయతీ వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఇటుక బట్టీల వద్ద పని చేస్తున్న వలస కార్మికుల చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండల వ్యాప్తంగా 4025 మంది చిన్నారులకు గాను 3750మందికి పోలియో చుక్కలు వేసినట్లు వైద్య సిబ్బంది పేర్కొన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ ప్రభాకర్‌జెట్టి, ఏఎన్‌ఎంలు ఆయా గ్రామాల్లో ఆశా, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోస్గి/మద్దూరు: మద్దూరు, కోస్గి ఉమ్మడి మండలాల్లో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. ఆదివారం మండలంలో మొత్తం 58 బూత్‌లు రెండు మొబైల్‌బూత్‌ల ద్వారా 6842మంది చిన్నారులకు గాను 6,300 మందికి పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారిణి శ్రీలత తెలిపారు. అలాగే కోస్గి మండలంలో 49 బూత్‌లు ఒక మొబైల్ బూత్‌ల ద్వారా 8,145మంది చిన్నారులకు గాను 7,558 మందికి పోలియో చుక్కలు వేసినట్లు మండల వైద్యాధికారిణి కిష్టమ్మ తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

మక్తల్: ప్రతి చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని మాద్వార్ ఎంపీటీసీ ఇందిర అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పట్టణంలో బస్టాండ్‌లో పోలియో చుక్కల పంపిణీని ఆమె ప్రారంభించారు. ఈ మేరకు.. బస్టాండ్‌లో చిన్నారులకు చుక్కల మందును వేశారు. 0–5 సంవత్సర లోపు చిన్నారులకు పోలియో చుక్కల మందును మరువకుండా వేయించాలన్నారు. అనంతరం ఇటుక బట్టిల వద్దకు వెళ్లి వసల కుటుంబాల పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో పోలియో చుక్కల పంపిణీ నిర్వహించారు. 55 మొబైల్ కేంద్రాలు, మొదటిరోజు 90శాతం పోలియో చుక్కల పంపిణీ చేసినట్లు వైద్యులు తెలిపారు. ఎంపీడీఓ గోవిందురావు, ఎంపీటీసీ ఇందిర, తిరుపతి, శ్రీనివాసులు, లక్ష్మినారాయణ, అంగన్‌వాడీ టీచర్లు రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, ఆశాలు నర్సమ్మ, నాగమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలో ఆదివారం ప్రభుత్వ ఆస్పత్రిలో ఆధ్వర్యంలో పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహించారు. పులిమామిడి, ఊట్కూరు, పెద్దజట్రం, చిన్నపొర్ల, అమీన్‌పూర్ గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి 0–5 సంవత్సరలోపు చి న్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో డా. సాయికుమార్, డా భవాని, వైద్య సిబ్బంది చిట్టెమ్మ, శైలజ, కవిత, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలి యో విజయవంతమైందని మండల వైద్యాధికారిణి విరోజ అన్నారు. ఆదివారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు చిన్నారులకు.. తల్లిదండ్రులు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. కార్యక్రమం మరో రెండు రోజుల పాటు ఉంటుందని తెలిపారు. సుధా, ల్యాబ్‌టెక్నిషీయన్ అజయ్, రేణుక, కృష్ణవేణి పాల్గొన్నారు.

ధన్వాడ: పల్స్ పోలియోను సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ అధికారిణి నాగజ్యోతి అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో 0–5 సంవత్సరాల చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేశారు. మండలంలో 22 బూత్‌లను ఏర్పాటు చేశామని, ఇందులో మొత్తం 0–5 సంవత్సరాల చిన్నారులు 2190మంది ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఓ కథలప్ప, శోబరాణి, ఏఎన్‌ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



గుండుమాల్‌లో పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారిణి కిష్టమ్మ



మద్దూరులో పోలియో చుక్కలు వేస్తున్న వైద్యాధికారిణి శ్రీలత



ధన్వాడలో..

శాకాహారంపై అవగాహన ర్యాలీ



శాకాహారంపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న సొసైటీ సభ్యులు

నారాయణపేట: శాకాహారంపై ప్రజలను అవగాహన కల్పిస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలో శ్రీపాద వల్లభ పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో శాఖహార ర్యాలీని నిర్వహించారు. ఈ మేరకు.. ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా ఆంజనేయరెడ్డి, మహేశ్‌గౌడ్ మాట్లాడారు. గాంధీ మహాత్ముడు ప్రబోధించిన అహింసో పరమో ధర్మ: సూత్రాన్ని అచరించాలన్నారు. మాంసాహారం వద్దు శాఖహారమే ముద్దు అన్నారు.. ధ్యానం చేయండి ఆరోగ్యంగా ఉండండి, శాఖహారం అమృతాహారం, మాంసాహారం పాపాహారం అని ర్యాలీలో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సుప్రజ, సరిత, జయంత్, వెంకటేష్, చంద్రకాంత్, గోపాల్, రమేష్, నరేష్, గాయత్రి, సుజాత, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండోలో విద్యార్థుల ప్రతిభ



మరికల్: మండల కేంద్రంలోని పాఠశాల విద్యార్థులు కరాటే తైక్వాండోలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఆదివారం మండలంలోని నిర్వహించిన ఈ పోటీలలో ప్రతిభ కనబరిచి మొదటి బహుమతిని కైవసం చేసుకున్నారు. ఈ మేరకు.. పాఠశాల కరస్పాండెంట్ తిరుపతయ్య, ప్రిన్సిపాల్ మల్లయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు మానసికంగా ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలన్నారు. అనంతరం విజేతలను అభినందించారు.

‘పది’ పరీక్షలకు సన్నద్ధం

- వందశాతం ఫలితాలు లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళిక
- ఇంకా 18 రోజులే గడువు
- నిత్యం రెండున్నర గంటల పాటు ప్రత్యేక తరగతులు
- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ
- విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు కృషి



మాగనూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్టడీ అవర్స్‌లో విద్యార్థులు

మాగనూర్: పదో తరగతి పరీక్షల నిర్వహణకు మరో 18రోజుల సమయం మాత్రమే ఉన్న నేపథ్యాన.. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లో ఫలితాలు సాధించేందుకు విద్యాశాఖ ప్రత్యేక ప్రణాళిక రచించింది. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు పదో తరగతే పునాది కావడంతో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. నిత్యం రెండు గంటలకు పైగా ప్రత్యేక తరగతులు నిర్వహించడమే కాకుండా వెనకబడిన విద్యార్థులను గుర్తించి సబ్జెక్టులు వారీగా రివిజన్ చేయిస్తూ.. వందశాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.

మండలంలో ఇలా..

మాగనూర్ మండలంలో మూడు హైస్కూల్స్, ఒక కస్తూర్బాగాంధీ పాఠశాల ఉన్నాయి. మొత్తం నాలుగు ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ఇందులో పదో తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులు 251మంది ఉన్నారు. ప్రభుత్వ బడుల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తు సన్నద్ధం చేస్తున్నారు.

భవిష్యత్‌కు పునాది..

విద్యార్థుల భవిష్యత్‌ను నిర్ణయించేది పదోతరగతి. గతంలో పది పరీక్షలకు 11పేపర్లు ఉండగా గత రెండేళ్ల నుంచి ప్రభుత్వం 7పేపర్లుగా కుదించింది. ఒక్కో పేపర్ పరీక్ష నిర్వహణ సమయం 3గంటలు ఉంటుంది. ఇందులో బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీకి మాత్రమే గంటన్నర చొప్పున ఆయా సబ్జెక్టులకు 3గంటల సమయాన్ని విద్యార్థులు వినియోగించుకోవాల్సి ఉంటుంది.

ప్రత్యేక తరగతులు ఇలా..

విద్యార్థులకు ప్రతి రోజూ ఉదయం 8:30 నుంచి 9:30 గంటల పాటు ఒక సబ్జెక్టుల వారీగా ప్రత్యేక తరగతులు నిర్వహించి మధ్యాహ్నం 3గంటలకు ఆ సబ్జెక్ట్‌పై పరీక్ష నిర్వహిస్తారు. అదేవిధంగా సాయంత్రం 4:30 గంటల ఉంచి 6వరకు రోజు మొత్తం రెండున్నర గంటల ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహించి సబ్జెక్టులపై రివిజన్ ఇస్తున్నారు.

ఒత్తిడిని అధిగమించాలి..

దీంతో ఉపాధ్యాయులు పాఠ్యంశ బోధనే కాకుండా వారికి ప్రేరణ కలిగే విషయాలను చెబుతూ ఉత్తేజ పరుస్తున్నారు. ఈ ఏడాది ఎవరూ పదికి పది మార్కులు సాధిస్తారో వారికి ప్రోత్సహక బహుమతులు అందజేస్తామని ఆసక్తి కల్పిస్తున్నారు. ఆయా విద్యార్థుల సామర్థ్యాలను బట్టి వారికి తగిన సలహాలు, సూచనలతో రివిజన్ ఇస్తున్నారు.

ఎంతో ఉపయోగం..



పదో తరగతి సంబంధించిన సిలబస్ పూర్తవుతున్న క్రమంలో రివిజన్ జరుగుతుంది. పరీక్షలు ఎప్పుడు నిర్వహించిన మేం రాసేలా సిద్ధమవుతున్నాం. ఈ నెలలో వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి సబ్జెక్టును శ్రద్ధగా చదువుతూ సందేహాలను నివృత్తి చేసుకుంటున్నాం.

– నిర్మల, పదోతరగతి విద్యార్థిని జెడ్పీ హైస్కూల్

శ్రద్ధ పెరుగుతుంది..



పరీక్షలు దగ్గర పడుతున్న క్రమంలో చదువుపై మరింత శ్రద్ధ పెరుగుతుంది. ప్రతీ అంశంలో ఉన్న సందేహాలను ప్రత్యేక తరగతుల ద్వారా ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకుంటున్నాం దీంతో తమకున్న సందేహాలు తీరి పరీక్షలు మంచిగా రాస్తామనే విశ్వాసం ఏర్పడుతుంది.

– నాగేష్, పదోతరగతి విద్యార్థి

లక్ష్యం చేరుకోవాలి..



విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకునే విధంగా చదువుపై దృష్టి సారించాలి. ఇప్పటికే దాదా పుగా సిలబస్‌ను పూర్తి చేశాం. ప్రత్యేక తరగతుల నిర్వహణతోపాటు రివిజన్ చేస్తుండడంతో విద్యార్థుల సందేహాలు నివృత్తివుతున్నాయి. గతంలో కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామనే నమ్మకం ఉంది.

– నర్సింహులు, హెచ్‌ఎం హైస్కూల్

ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలి



విజేతలకు నగదు పురస్కారాలు అందిస్తున్న రిటైర్డ్ ఏఎంఓ

నారాయణపేట రూరల్ : పరీక్షలపై భయాన్ని వీడి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖలో విధులు నిర్వహించిన రిటైర్డ్ అకాడమిక్ మానిటరింగ్ అధికారి (ఏఎంఓ) జగపతిరావు అన్నారు. జిల్లా స్థాయిలో విద్యార్థులకు నిర్వహించిన పూసల్‌పహాడ్ టాలెంట్ టెస్ట్‌లో చక్కటి ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆదివారం పట్టణంలోని శీలగార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో బహుమతుల ప్రధానోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన జగపతిరావు మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే సరియైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి తగిన ప్రాధాన్యతను ఇస్తూ బడ్జెట్ కేటాయింపులు పెంచాలన్నారు. టాలెంట్ టెస్టుల ద్వారా విద్యార్థుల ప్రతిభను బయటకు తీయడం అభినందనీయమన్నారు. గత 22 ఏళ్లుగా నిస్వార్థంతో పదోతరగతి విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న నిర్వాహకులు శేర్ పారిజాత, కృష్ణరెడ్డిలను అభినందించారు. అనంతరం జిల్లా స్థాయిలో మొదటి ముగ్గురికి నగదు పురస్కారాలు, ప్రతి పాఠశాల టాపర్‌కు జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందించారు. సెక్టోరియల్ అధికారి నాగార్జున్‌రెడ్డి, జీహెచ్‌ఎం బాలకిష్టప్ప, డీఎస్‌ఓ భానుప్రకాష్, ఊట్కూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాంరెడ్డి, నోడల్ అధికారి సురేష్, ఎలక్ట్రిసిటీ ఏఈ మహ్మద్ రఫీ, టీచర్లు భాస్కర్‌రెడ్డి, పారిజాత, విశ్వనాథ్, రవి కుమార్, తిరుపతి, మౌనిక, తార్యానాయక్, రాములు, రాంచంద్రారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలి



విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న డీకే అరుణ

మద్దూరు: యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని పోటీతత్వంతో విజయాలు సాధించాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పిలుపునిచ్చారు. గత నెల 7 నుంచి పాలమూరు పార్లమెంట్ పరధిలోని అన్ని మండలాల నుంచి 55 క్రికెట్ టీంలు అరుణమ్మ క్రికెట్ టోర్నీలో పాల్గొన్నాయి. దాదాపు 27 రోజుల పాటు నిర్వహించిన టోర్నీలో ఆదివారం డీకే అరుణ సమక్షంలో ఫైనల్ మ్యాచ్ కొనసాగింది. ఇందులో మద్దూరు, బీంపూర్ టీంలు హోరాహోరీగా తలపడటంతో మద్దూరు కాపుగేరి టీం విజేతగా నిలిచింది. విజేతకు రూ.50 వేల నగదుతో పాటు, ట్రోఫీని ఆమె అందజేశారు. రనరప్ టీంకు రూ.25 వేల నగదు, ట్రోఫీని అందజేశారు. ఈ టోర్నీలో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతి అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శంకర్, నిర్వాహకులు రాఘువేంద్రచారీ, సాయిలు, హరీష్, భరత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభలకు తరలిన నాయకులు



కోటకొండ నుంచి బయలుదేరి వెళ్తున్న యువత



బిజ్వార్ నుంచి ప్రత్యేక బస్సులో తరలి వెళ్తున్న నాయకులు

నారాయణపేట రూరల్ : సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 3నుంచి 5 వరకు ఖమ్మంలో నిర్వహిస్తున్న జాతీయ మహాసభలకు జిల్లా నుంచి పలువురు యువత ప్రత్యేక వాహనాల్లో ఆదివారం తరలివెళ్లారు. ఈమేరకు.. పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సలీం మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి సన్నద్ధతతో పాటు బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలపై చర్చిస్తున్నట్లు తెలిపారు.

ఊట్కూరు: ఖమ్మంలో జరుగుతున్న జాతీయ మహాసభలకు ఆదివారం సీపీఐఎంఎల్ నాయకులు ప్రత్యేక బస్సులో తరలి వెళ్లారు. బిజ్వార్, అవుసలోనిపల్లి, ఊట్కూరు, పెద్దపొర్ల, కొత్తపల్లి, పెద్దజట్రం, నిడుగుర్తి తదితర గ్రామాల నుంచి కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు. ఈ మేరకు.. రాష్ట్ర నాయకులు ఎం. కృష్ణ మాట్లాడుతూ ఖమ్మంలో మూడు రోజులపాటు జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నామ ని 18 రాష్ట్రాల నుంచి కార్యకర్తలు, అభిమానులు పాల్గొంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు సేవ చేస్తున్నారని ప్రజలు, రైతులు, కార్మికుల డిమాండ్‌లను పరిష్కరించడంలేదని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు సలీం, వెంకట్‌రెడ్డి, రామాంజనేయులు, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణానికి నడుం బిగించాలి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: నవసమాజ నిర్మాణానికి మహిళలు నడుం బిగించాలని సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందంజ వేస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఎన్నో చట్టాలు రూపొందించినా వారిపై అక్కడక్కడా అఘాయిత్యాలు, అత్యాచారాలకు కొందరు పాల్పడటం తగదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఫోరం సభ్యులు నస్కంటి నాగభూషణం, మల్లికార్జున్, వినోద్‌కుమార్, రాజసింహుడు, ఊర్మిళ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థులతో ఉపాధ్యాయులు

నర్వ: 25 ఏళ్ల నాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకునేందుకు ఆదివారం మండలంలోని ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. 1998–99 పదో తరగతి విద్యార్థులు చిన్ననాటి గురువులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు, వ్యాపారాలలో స్థిరపడ్డ వీళ్లంతా తమ సమయాన్ని కేటాయించి చిన్ననాటి మధుర క్షణాలను గుర్తుకు చేసుకున్నారు. అనంతరం ఆట, పాటలతో నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటు ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు బ్రహ్మయ్య, రాంరెడ్డి, భాస్కర్‌సింగ్, సత్యనారాయణరెడ్డి, చెన్నయ్య, హెచ్‌ఎం రాజేష్, పూర్వ విద్యార్థులు శంకర్, రాఘువేందర్ రెడ్డి, సుదర్శన్, రఫీ, హన్మంతురెడ్డి, వీరేందర్, సుమలత, రాధ, అమృత, మణెమ్మ పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్యశిబిరం

నారాయణపేట రూరల్: పట్టణంలోని పాతబస్టాండ్‌సమీపంలోని శ్రీసాయి ఆస్పత్రిలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ గందె కార్తిక్ తెలిపారు. గుండె, నరాలు, బీపీ, షుగర్ తదితర వ్యాధులకు సంబంధించి ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రముఖ వైద్యులు శ్రీకాంత్, ప్రణయ్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.